# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM

బుధవారం
4 06 2025

సంపుటి 1 సంచిక 36

UDYAM /
TS-09-0148996


“ఈ జట్టుకు నా యవ్వనం, ఉత్సాహం, అనుభవం ఇచ్చాను. ప్రతి సీజన్‌లో గెలవడానికి ప్రయత్నించాను, నా శక్తినంతా ఇచ్చాను. ఈ రోజు వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు, మేము గెలిచిన తర్వాత భావోద్వేగానికి గురయ్యాను”

..: కోహ్లీ :..





# స్వప్నం సాకారమైన వేళ.. ఐపీఎల్-25 విజేత ఆర్సీబీ

**18**

18 వ సీజన్‌లో విరాట్ టైటిల్ కల సాకారం. విరాట్ జెర్సీ నంబర్ 18



## పెంట్ హౌస్ @ లక్ష రూపాయలు?

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీలో అధికారుల చలువతో, తాజా మాజీల ప్రోత్సాహంతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జోరెత్తున కొనసాగుతున్నాయి. ఇక పెంట్ హౌస్ ల గురించి చెప్పనక్కర్లేదు. అనుమతులు ఎలాగైనా తీసుకో పెంట్ హౌస్ వేసుకుంటే మాత్రం సుమారు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు చెల్లించాల్సిందే.

2



## హరీష్ ఫ్లెక్సీలు తొలగిస్తారా...!

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన నాయకుడు మాజీమంత్రి హరీష్ రావు ఈ రోజులు పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అధికారులు తొలగిస్తారా...! కేసీఆర్,హరీష్ రావు ఫ్లెక్సీలను చూస్తే కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ, అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు . ఫ్లెక్సీలను తొలగించే అధికారులు ఒకే పార్టీకి పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారన్నారు . తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అధికారులు చేసే పనులను గుర్తుపెట్టుకుంటున్నాం. అతి ఉత్సాహం చేసే అధికారులకు వడ్డీతో సహా లెక్కలు చెల్లిస్తాం అని హెచ్చరించారు

# మారుతున్న విద్యావిధానం

### ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్



- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంటే..ప్రైవేట్ స్కూళ్ల లో పెరుగుతోంది
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కోత
- మూసపద్ధతి బోధనకు స్వస్తి పలకనున్న ఉపాధ్యాయులు
- విద్యాసంవత్సరం నుంచి బోధనా పద్ధతుల్లో మార్పులు

**దశ , హైదరాబాద్:** పాఠ్యపుస్తకంలో ఉన్నది ఉన్న ట్లుగా బోధించే మూసపద్ధతి బోధనకు ఉపాధ్యాయులు స్వస్తి పలకనున్నారు. వినూత్న పద్ధతుల్లో ఇకనుంచి విద్యార్థులకు బోధించనున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బోధనా పద్ధతుల్లో విద్యా శాఖ మార్పులు తీసుకురానుంది. అందుకు ఉపాధ్యాయులను సంసిద్ధం చేసింది. గతంలో కంటే పూర్తి భిన్నంగా తరగతి గదుల్లో విద్యార్థులకు బోధించే లా ఇటీవల టీచర్లకు ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు.పుస్తకంలోని పాఠాన్ని ఏదో మొక్కుబడిగా చెప్పేశామని కాకుండా ఉపాధ్యాయులు సరికొత్త పద్ధతులను అమలుచేయాలని ఆదేశించారు. వీలైతే ఆటాపా టలతో బోధించాలని సూచించారు. పిల్లవాడిని ఆకర్షించేలా, సులువుగా అర్థమయ్యేలా బోధనా పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. ఆక్టివిటీస్ బేస్‌గా విద్యాబోధన ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమవ్వడమే కాకుండా ఎక్కువ కాలం గుర్తుండి పోతుంది.ఇందుకు టీచర్ పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థులను ఇన్‌వాల్వ్ చేయాలని అధికారులు సూచించారు. కేవలం బ్లాక్‌బోర్డుపై సుద్దముక్కతో పాఠాలు చెప్పకుండా అవసరమైన చోట బోధనోపకరణాలను ఉపయోగించి

..మిగతా 2వ పేజీలో →

# రూ. 200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలి

**ఖర్చు అయినట్లు నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలి**

**కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం సవాల్..**




**దశ , హైదరాబాద్:** బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. వారు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజుల సమయం ఇస్తున్నానని.. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మంత్రి అన్నారు.తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేకపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ హరీష్‌రావు లకు సవాల్ చేస్తున్నా.. దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు. రూ. 200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు. కేటీఆర్, హరీష్‌రావు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజులు సమయం ఇస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మరోసారి ఆయన సవాల్ చేశారు



## అంబేద్కర్ సేవలు మరువలేనివి...

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**దశ , జగిత్యాల:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో తనని భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు



## భూ భారతితో సమస్యలకు చెక్: ఎమ్మెల్యే మల్‌రెడ్డి

**దశ ,అబ్దుల్లాపూర్‌మెట్ :** భూ భారతితో భూ సమస్యలకు చెక్ పడుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అబ్దుల్లాపూర్ రైతు వేదిక అవరణంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతితో భూ సమస్యలకు చెక్ పడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తితంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం “భూభారతి”చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని సూచించారు. భూ హక్కులు కలిగి ఉన్న వారికి ఈ చట్టం ద్వారా తగు న్యాయం జరుగుతుందన్నారు. గత పాలకులు అసైన్డ్ , వక్ఫ్‌బోర్డు, సీలింగ్, భూదాన్ , ఎండోమెంట్ భూములనుకొల్లకొట్టారన్నారు.ఆభూములను వెనక్కి తీసుకొని పేదలకు పంచుతామని తెలిపారు. ఈ ప్రాంతంలో వందలకోట్ల



విలువ చేసే.. వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమార్కులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ధ్వజమెత్తారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ నిరుపేదలకు వర్గంలాంటిదని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్క యాంజాల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లకు సంబందించిన 236 మంది లబ్దిదారులకు 2కోట్ల 36లక్షల 27వేల 376రూపాయల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా ప్రతిభ గల విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేత

**దశ , సిద్ధిపేట:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్, హరితసేనలో భాగంగా గజ్వేల్ మండల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహంగా నగదు అందచేశారు. అనంతరం వారితో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హరిత సేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు, గర్రెపల్లి సతీష్, గజ్వేల్ ఇంచార్జ్ అనిల్ మొగిలి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్నత మార్కులు సంపాదించిన విద్యార్థులకు ప్రోత్సహం అందించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. నేటి భావి తరాలకు మనం ఇచ్చే ఆస్థి మంచి చదువు, మంచి ప్రకృతిని ఇవ్వడం అని అన్నారు. ఇంత గొప్ప అవకాశం కల్పించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎల్లేషం, రాచకొండ మహేష్, లోకేష్ రెడ్డి, కాటేపల్లి కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

